

రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి. చిత్రంలో ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ నేతలు శేరి సుభాష్‌రెడ్డి తదితరులు

## 3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

- ధ్రువపత్రాలు అందుకున్న వద్దిరాజు, అనిల్‌కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన వారి జాబితాను ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి పదవీ కాలం ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్నది. ప్రస్తుతం రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ సభ్యులు సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్యాయాదవ్, వద్దిరాజు రవిచంద్రల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య ఆధారంగా రెండు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు దక్కాయి. కొత్తగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర, అనిల్‌కుమార్‌లు మంగళవారం రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువపత్రాలను స్వీకరించారు.

### విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీస్తాం

విభజన హామీలు నెరవేర్చేందుకు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రాన్ని నిలదీస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన అనంతరం 'నమస్తే తెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ తనకు రెండోసారి రాజ్యసభకు అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై కేసీఆర్ చూపిన ప్రేమ, ఆదరణ, విశ్వాసాన్ని వమ్ముచేయకుండా బీఆర్ఎస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు పునర్వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు కేసీఆర్ సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

### అమరవీరులకు నివాళి

రెండోసారి రాజ్యసభకు ఎన్నికైన రవిచంద్ర గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎంపీ వెంట ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం ఉన్నారు.

# పోదాం పద.. వన జాతరకు

- నేటి నుంచి మేడారం కుంభమేళా
- సాయంత్రం గద్దెలపైకి సారలమ్మ
- గోవిందరాజు, పగిడిద్దరాజు సైతం
- భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తులు
- ఇప్పటికే 60 లక్షల మంది మొక్కులు
- రూ.105 కోట్ల నిధులతో వసతులు
- కోటిన్నర మంది వస్తారని అంచనా



ములుగు జిల్లా మేడారంలోని అమ్మవార్ల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

హైదరాబాద్/ములుగు, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ)/తాడ్వాయి/ములుగురూరల్: తెలంగాణ మహా కుంభమేళాకు తెరలేచింది. వన జాతర మేడారం జనంతో నిండుతున్నది. సమ్మక్క-సారలమ్మ జాతరలో కీలక ఘట్టం మొదలయ్యే తరుణం రానే వచ్చింది. కార్లు, బస్సులు, వ్యాన్లు, ఆటోలు, ఎడ్లబండ్లు.. అన్ని మేడారం బాట పడుతున్నాయి. కొన్ని గంటల్లో మొదలయ్యే మేడారం జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం చేరుకుంటున్నారు.

### గద్దెపైకి చేరిన జంపన్న

సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు.

### నేడు గద్దెపైకి సారలమ్మ..

కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ బుధవారం మొదలుకానున్నది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు. ఈలోపే పూజారులు, అధికారులు కొండాయి నుంచి గోవిందరాజులును, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును మేడారం గద్దెల వద్దకు చేరుస్తారు. వరాల తల్లి సమ్మక్క గురువారం మేడారం గద్దెలపైకి రానున్నది. ఇద్దరు వన దేవతలు గద్దెలపై ఉండే శుక్రవారం మేడారం మొత్తం భక్తులతో కిటకిటలాడుతుం ది. శనివారం వన దేవతలు గద్దెలపై నుంచి వనంలోకి వెళ్లడంతో జాతర ముగుస్తుంది.

### 1.50 కోట్ల మంది వస్తారని అంచనా..

మేడారం మహా జాతరకు ఈసారి కోటిన్నర మంది వస్తారని అంచనా. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాత్కాలిక ఏర్పాట్లతోపాటు ఈ ఏడాది శాశ్వత ఏర్పాట్లపైనా దృష్టి సారించింది. ఈ జాతర కోసం రూ.110 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇప్పటికే 60 లక్షల మంది మేడారంలో మొక్కులు సమర్పించుకున్నారు.

### 6 కిలోమీటర్ల పొడవున స్నాన ఘట్టాలు

సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్దకు వచ్చే అన్ని వర్గాల భక్తులకు సులుభంగా దర్శనం చేసుకొనేలా ఏర్పాట్లు చేశారు. ఉచిత దర్శనానికి ఐదు క్యూలైన్లు, వికలాంగులు, వీవీఐపీల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వన దేవతలకు బెల్లం (బంగారం) సమర్పించే ప్రక్రియ ఉచితమే. పుణ్య స్నానాలు ఆచరించేందుకు జంపన్న వాగుకు ఇరువైపులా ఆరు కిలోమీటర్ల పొడవున స్నాన ఘట్టాలు నిర్మించారు.

### 300 ఎల్‌ఈడీ స్క్రీన్ల ఏర్పాటు

జాతర ప్రదేశాన్ని 450 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భద్రత కోసం 12 వేల మంది పోలీసులను మోహరించారు. జాతరలో 300 ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేశారు. ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టర్లుగా విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన వాకీటాకీ ద్వారా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. దాదాపు 16 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

### అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.13.50 కోట్లతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ వెల్స్, 495 ప్రాంతాల్లో 5వేల ట్యాప్స్ ఏర్పాటుచేశారు. విద్యుత్తుకు అంతరాయం కలగకుండా 40 జనరేటర్లు ఏర్పాటు చేశారు. 210 ట్రాన్స్‌ఫార్మర్లను ప్రత్యేకంగా బిగించారు. ఏడు ఓవర్ హెడ్ ట్యాంకులతో తాగునీరు అందిస్తున్నారు. 8,400 తాత్కాలిక మరుగుదొడ్లు 500 ప్రాం తాల్లో ఏర్పాటు చేశారు. మరుగుదొడ్ల శుభ్రత కోసం 300 మంది సిబ్బందిని నియమించారు. 300 మినీ డంపింగ్ యార్డులు, గద్దెలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేసేలా మూడు షిఫ్టులో పనిచేసేలా సిబ్బందిని నియమించారు.

### 100 పడకలతో దవాఖాన

వైద్య సేవల కోసం ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. వన దేవతల గద్దెల పక్కనే ఉన్న వైద్య శాఖ భవనంలో 100 పడకల దవాఖానను ఏర్పాటు చేసింది. 108, 104 వాహనాలను సిద్ధం చేసింది. 25 మంది వైద్యులు, 120 మంది వైద్యాధికారులు, 857 మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. 75 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్‌లను ఎర్పాటు చేశారు.

### మేడారం జాతరకు ఆరు వేల బస్సులు

మేడారం జాతరకు గ్రేటర్ హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి 6000 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. రెండేండ్లకోసారి జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగానే ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశారు.

### ఆన్‌లైన్‌లో బంగారం మొక్కులు

తపాలాశాఖ దేవాదాయశాఖ సమన్వయంతో బంగారం (బెల్లం) ప్రసాదంగా సరఫరా చేసేందుకు ఈ-పేమెంట్ వసతి కల్పించింది. దేశంలోని ఏ ప్రధాన పోస్టాఫీసు ద్వారానైనా ఆన్‌లైన్‌లో బంగారం మొక్కులు చెల్లించవచ్చు. భక్తులు కేజీ బంగారం (బెల్లం)కి రూ.60 చొప్పున చెల్లించి ఈ సౌకర్యాన్ని పొందవచ్చని, సర్వీసు చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తపాలా శాఖ వెల్లడించింది.

### మేడారం అభివృద్ధికి వంద ఎకరాలు

మేడారం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కమిటీని నియమించి వంద ఎకరాల భూ సేకరణ చేపట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ఆమె మేడారంలో మీడియాతో మాట్లాడారు. చరిత్ర పరిశోధకులు సమ్మక్క- సారలమ్మ పూజారుల సహకారంతో తల్లుల వాస్తవ చరిత్ర ప్రపంచానికి తెలిసేలా శిలా శాసనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతరకు గవర్నర్‌తోపాటు సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులు దర్శనానికి రానున్నట్టు సీతక్క వెల్లడించారు.

## ఐఈఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలి

- మానసిక దివ్యాంగులకు బోధించడం అసాధారణం
- మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): విద్యాశాఖలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్ (ఐఈఆర్పీ)లను రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 996 మంది ఐఈఆర్పీలు మానసిక వైకల్యంతో బాధపడుతున్న డెబ్బై వేల మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో వీరిని రెగ్యులరైజ్‌కు ప్రయత్నాలు జరిగాయని, ఎన్నికల కోడ్‌తో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో వీరిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మానసిక వైకల్యం ఉన్నవారికి విద్యను బోధించడం సాధారణ విషయం కాదని, ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించాలని కోరారు.

# బండికి బడితపూజ తప్పదు

- పొత్తు కావాలని ఎవరు అడిగారు?
- నోరు జారితే చేతికి పనిచెప్తాం
- బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి హెచ్చరిక



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అవాకులు చెవాకులు పేలితే బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కి బడితపూజ తప్పదని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ అధ్యక్ష పదవి పోయిన ఫ్రస్టేషన్‌లో బండి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ దురహంకారంతో నీచంగా మాట్లాడుతున్నారని మంగళవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. బండి సంజయ్ నోరు జారితే, తాము చేతికి పని చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్తారంటూ పత్రికల్లో ఊహాగానాలు వస్తేనే తప్పుబడుతున్న బండి సంజయ్.. ఎంపీగా తను, కిషన్‌రెడ్డి ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి బూతులు మాట్లాడుతూ తన స్థాయిని రోజురోజుకు దిగజార్చుకుంటున్నారని మండిపడ్డారు. పొత్తుల గురించి మాట్లాడుతున్న బండి సంజయ్ ఎవరిని ఉద్దేశించి, ఆ వ్యాఖ్యలు చేశారో, బీజేపీతో పొత్తు కావాలని బండిని ఎవరు అడిగారో చెప్పాలని సవాల్ చేశారు. తెలంగాణకు విభజన హామీలు, నిధులు ఇవ్వడంలో వివక్ష చూపిన బీజేపీ ఎన్నటికీ శత్రువేనని స్పష్టంచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ సహా ఇతర బీజేపీ అభ్యర్థులను బీఆర్ఎస్ ఓడించిందని గుర్తుచేశారు. ఓటమి భయంతోనే కిషన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బండికి ప్రజలు తగిన బుద్ధిచెప్తారని పేర్కొన్నారు. బీజేపీలో జాతీయ స్థాయి పదవి ఉన్నా.. బండి పరిస్థితి గల్లీ లీడర్ కంటే అధ్వానంగా మారిందని మండిపడ్డారు. ఉనికి చాటుకునేందుకు నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

### 'సోలార్' సబ్సిడీ పథకాన్ని వాడుకోవాలి

- తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్‌కుమార్ మంగళవారం కోరారు. నెలకు 300 యూనిట్ల విద్యుత్తు శక్తిని గృహ అవసరాలకు వినియోగించే లబ్ధిదారులకు సబ్సిడీని పెంచుతూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, దీన్ని తాము అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఐదు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలకు మరింత సబ్సిడీ పెంచడం వల్ల చాలా మందికి మేలని తెలిపారు.


**IN THE COURT OF III ADDL. DISTRICT JUDGE, VIJAYPURA. AT: VIJAYPURA.**
**Com O.S No. 03/2022.**

1. MEIL. ....Plaintiff.

V/s

1. Krishna Bhagya Jala Nigama Ltd. & others. ...Defendants.

1. Bank of India, Large Corporate Branch, Hyderabad Zone, 2nd Floor, PTI Building, AC Guards, Masab Tank, Hyderabad-500004. Telanagana State. ....Defendant no 5.

To,
Deft: Bank of India, Large Corporate Branch, Hyderabad Zone, 2nd Floor, PTI Building, AC Guards, Masab Tank, Hyderabad- 500004. Telanagana State.

Whereas the above named plaintiff has filed the suit for permanent injunction against you and you are hereby summoned to appear before this court personally or through your Advocate on day 18th of March Month-2024 at 10-30 a.m. and file your written statement in the said suit. On failure, treating you as exparte said suit will be decided in your absence.

Given under my hand and seal of the court on the 6th day of Feb 2024.

By order of the Court

Sd/- **(Shashikant M Patil)** Advocate for Plaintiff.

Sd/- **CAO** III ADDL District Judge Court, Vijaypura.




షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, వై అంజయ్యయాదవ్, సీ లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆల, చిట్టెం తదితరులు

# ..అతడు మనకు సీఎం

మొదటిపేజీ తరువాయి...

పరిస్థితే లేదని తేల్చి చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కేంద్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదని, ఇక్కడ హామీలు అమలయ్యేది లేదని విమర్శించారు. అరచేతిలో వైకుంఠం చూపించి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని ఆరోపించారు. హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

### మోదీ ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చారా?

ప్రధాని నరేంద్రమోదీ మహబూబ్‌నగర్‌కు వచ్చి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని ఇచ్చిన మాట ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. పదేండ్ల మోదీ పాలనలో ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చారా? అని బీజేపీ నేతలను నిలదీశారు. జాతీయ ప్రాజెక్టులు తెస్తామని చెప్పి ఢిల్లీకి పోయిన కాంగ్రెసోళ్లు చేతులు ముడుచుకుని వచ్చారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి జాతీయ ప్రాజెక్టును తేవడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. కల్వకుర్తి పంప్‌హౌజ్ వద్ద అహోరాత్రులు ఉండి పనులు పూర్తి చేయించామని, రంగారెడ్డి ప్రాజెక్టు పనులు బీఆర్ఎస్ హయాంలో 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేటలో మెడికల్ కాలేజీలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చాయని చెప్పారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉపయోగం లేదు

కేంద్రంలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేని కాంగ్రెస్‌కు ఓటువేస్తే ఎటువంటి ఉపయోగం ఉండదని హరీశ్‌రావు అన్నారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావని అన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆరు లక్షల మంది ఆటోడ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గల్లీలో ఎవరున్నా.. ఢిల్లీలో ఎవరున్నా తెలంగాణ కోసం గొంతు విప్పేది బీఆర్ఎస్ ఎంపీలేనని స్పష్టంచేశారు.

### లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా కృషి చేయాలని హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో చర్చ మొదలైందని, రానున్న రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్‌ను వరుసబెట్టి గెలిపిస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన నియోజకవర్గం షాద్‌నగర్ అని, ప్రత్యేక రాష్ట్ర పోరాట సమయంలో షాద్‌నగర్ ప్రజలు ఉద్యమంలో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లో మహబూబ్‌నగర్‌లో గులాబీ జెండా ఎగురవేయాల్సిందేనని, అందుకు కార్యకర్తలు అందరూ సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెట్టినా, దాడులు చేసినా, ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ఒక్క ఫోన్ చేస్తే 39 మంది ఎమ్మెల్యేలం బస్సు వేసుకుని వస్తామని తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినంతగా దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఇప్పుడు నీళ్లొస్తయో లేవో తెల్వదు.. సుస్తయితే సీఎం రిలీఫ్ ఫండ్ వస్తదో రాదో! తెల్వని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈ పరిస్థితి వస్తదని తెలిస్తే ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం గట్టేవారని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు వై అంజయ్యయాదవ్, సీ లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామోహన్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఈటె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అడ్డుకోకపోతే నోట్ల మట్టి పడుతుండె

కాంగ్రెస్ సర్కారు వచ్చి రెండు నెలలు కూడా కాకుండానే ఢిల్లీకి పోయి తెలంగాణ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తామని సంతకాలు చేసి వచ్చారని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సర్కారులో ఏనాడూ ప్రాజెక్టులను ఢిల్లీకి అప్పగించలేదని తెలిపారు. కేసీఆర్ నల్లగొండలో గర్జించాక.. అసెంబ్లీలో నిలదీయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అడ్డుకోకపోతే తెలంగాణ నోట్లో మట్టి పడేదని అన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 27,300 ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6.36 లక్షల ఎకరాలకు సాగు నీరందించామని తెలిపారు.



కరీంనగర్ జిల్లా సుందరగిరిలో గేట్ వాల్వ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

## తాగునీటి సమస్యపై కదిలిన యంత్రాంగం

- సుందరగిరిలో తహసీల్దార్, ఎంపీడీవో పర్యటన
- గ్రామస్థులతో మాట్లాడి నీరందిస్తామని హామీ

నమస్తే ఎఫెక్ట్

చిగురుమామిడి, ఫిబ్రవరి 20: తాగునీరందడం లేదని ఖాళీ బిందెలతో మహిళలు ఆందోళన చేయడం, దీనిపై 'నమస్తే తెలంగాణ' మెయిన్‌లో కథనం ప్రచురితం కావడంతో అధికార యంత్రాంగం కదిలింది. మంగళవారం ఉదయం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ప్రత్యేకాధికారి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో మధుసూదన్, భగీరథ ఈఈ రామ్‌కుమార్ పర్యటించారు. తాగునీరందని ప్రాంతాలను గుర్తించారు. గ్రామస్థులతో మాట్లాడారు. సాధ్యమైనంత తొందరలో నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట ఎంపీవో శ్రవణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు వినయ్, శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు ఉన్నారు.

### నలుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

కొత్తగూడెం క్రైం: నకిలీ ధ్రువపత్రాలతో బంగ్లాదేశ్ నుంచి వచ్చి కొత్తగూడెంలో నివాసం ఉంటున్న షేక్ ఆజాద్(24), మహ్మద్ రాబిన్‌మియా (19), మహ్మద్ అలామిన్ హుస్సేన్ (19), మహ్మద్ మోహిన్(19)ని కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## ధూప దీప నైవేద్యానికి నిధులివ్వాలి

- ఆరు నెలలుగా అందని గౌరవ వేతనాలు
- మార్కెట్ కమిటీలు, అంగన్‌వాడీలు, గ్రంథాలయాల ఉద్యోగులదీ అదే పరిస్థితి
- బీఆర్ఎస్ నాయకుడు దేవీప్రసాద్



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ధూప దీప నైవేద్యం పథకం నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుడు దేవీప్రసాద్ డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా ఈ పథకం నిధులు విడుదలకాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకటో తేదీనే వేతనాలు ఆచరణకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీలు, అంగన్‌వాడీలు, గ్రంథాలయాల్లో పని చేసే ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. మంగళవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని 6,441 దేవాలయాల్లో దూప దీప నైవేద్యం పథకం అమలుచేసిందని గుర్తుచేశారు. అర్చకులకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని, అనేకమందిని రెగ్యులరైజ్ చేసిందని తెలిపారు. మిగిలిన కొద్దిమందని కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ధూప దీప నైవేద్యం కింద బ్రాహ్మణులు మాత్రమే లేరని, 26 ఉపకులాలకు చెందినవారు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కూడా రావడం లేదని, ఇప్పటికే 400 మందికి మంజూరైనా నిధులు విడుదల చేయలేదని ఆందోళన వ్యక్తంచేశారు.

# గంటల్లోనే నిధుల విడుదల

- చలో సచివాలయం పిలుపుతో దిగొచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం
- ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో జేఏసీ చర్చలు
- దూప దీప నైవేద్యం పథకం వేతనాలు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ధూప దీప నైవేద్యం పథకం అర్చకుల పోరాటం ఫలించింది. ఆరు నెలలుగా పెం డింగ్ ఉన్న వేతనాల విడుదల కోసం అర్చకు లు చలో సచివాలయం కార్యక్రమానికి పిలుపునివ్వడం, వీరి ఆందోళనకు బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అండగా నిలిచిన నేపథ్యంలో ప్ర భుత్వం ఆగమేఘాల మీద స్పందించింది. మంగళవారం కొన్ని గంటల వ్యవధిలోనే అ ర్చకుల ఖాతాల్లో పెండింగ్ వేతనాలను జమ చేసింది. అర్చక సంఘాల నేతలు చలో సచివాలయానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కామారెడ్డి, నిజామాబాద్, వికారాబాద్ తదితర జిల్లాల నుంచి బయలుదేరిన అర్చకులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఈ వ్యవహారంపై మంగళవారం తెలంగాణభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన దేవీప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సిరిసిల్ల రాజయ్యతో అర్చక, ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి, వేతనాలను విడుదల చేసింది. అర్చకులకు వేతనాలు జారీచేయడంపట్ల తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని 6,441 దేవాలయాల్లో కేసీఆర్ ప్రభుత్వం దూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయడమే కాకుండా ఇటీవల వారి వేతనాలను రూ.6,000 నుంచి రూ.10,000కు పెం చింది. ఈ ఉత్తర్వులు అమలయ్యేలోగా ఎన్నికల కోడ్ రావడంతో అర్చకుల వేతనాల విడుదల నిలిచిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పడటం, రెండు నెలలుగా దేవాదాయశాఖ అర్చకుల వేతనాలపై దృష్టి కేంద్రీకరించకపోవడంతో ఈ సమస్య మరింత జటిలం గా మారింది. అర్చకులు మంగళవారం రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో స్పందించిన ప్రభుత్వం ఆరువేల మంది డీడీఎన్ అర్చకులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ అర్చకులకు వేతనాలను విడుదలచేశారు. కేసీఆర్ ప్ర భుత్వం పెంచిన విధంగా రూ.10 వేల చొ ప్పున వేతనాలు అందజేయడం విశేషం.


**MCEME ARMY PRE-PRIMARY SCHOOL LALBAZAR, SECUNDERABAD ANTICIPATED VACANCIES FOR ACADEMIC SESSION 2024-2025**

MCEME Army Pre Primary School, Secunderabad invites application from eligible candidates for

1. PRINCIPAL (Female)
2. TEACHING STAFF (Female)
3. ACCOUNTS CLERK
4. AYAHS (Female)

**QUALIFICATION CRITERIA:** As per AWES, New Delhi, guidelines for Staff of Army Pre Primary Schools.

**PRINCIPAL:** (A) Graduate or above in any discipline. (B) Teaching Degree B. Ed (Elementary Edn or NTT ) mandatory. (C) At least 3 years experience of administrative charge of a recognized Middle School or higher classes. (D) At least 5 years experience as Head of School (Headmaster/Headmistress) / Coordinator / Supervisor of Primary Wing of a recognized High School or an APPS. (E) Age, below 55 years on the date of appointment.

**TEACHING STAFF:** (A) Must have at least qualified Grade XII through any recognized board CBSE/ICSE/NIOS etc with min 50% marks (B) should have done NTT course for a 2 years diploma in Elementary Education from an institution recognized and approved by the state education department. (C) Graduation in any field is desirable.

**ACCOUNTS CLERK:** (A) Commerce Graduate or 15 years service as a clerk in the Defence Services. (B) Basic computer application course of Army/Diploma in Computer application of not less than 1 year duration. Speed of 12000 keys depression per hour. Knowledge of double entry system of accounting, Excel sheet and accounting software. (C) Min 5 years experience as an acct clerk in the Defence Services/reputed organization.

**AYAHS:** At least 8th pass

**NOTE:**

1. Please send your resume to Principal, MCEME Army Pre Primary School, Trimulgherry, Secunderabad-500015 (TS). Email at **mcemeapps@gmail.com** to reach by **29 Feb 2024**.
2. Selection Committee Board will be held on **05 Mar 2024 at 0900 hrs.** as per AWES, New Delhi guidelines and only eligible candidates will be called for appointment.
3. MCEME Army Pre Primary School comes under the category of unaided Private School and it is not a Govt institution.